

సంక్షేమం.. అభివృద్ధే ప్రచార అస్త్రాలు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మన ప్రచార అస్త్రాలు సంక్షేమం, అభివృద్ధేనని వైఎస్సార్‌సీపీ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు.

- 8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళ (సా॥)	సహర్ బుధ (ఉ॥)
కడప	6.31	4.55
పులివెందుల	6.33	4.50
ప్రొద్దుటూరు	6.33	4.59

గరిష్ఠం/కనిష్ఠం 29.9 /21.6

వాతావరణం

జిల్లాలో సోమవారం 24.2 - 41.0 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 4.3 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

నేడు షర్మిల రాక

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : మంగళవారం పీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల జిల్లా పర్యటనకు వస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు తెలిపారు. సోమవారం కడపలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇడుపులపాయలో వైఎస్‌ఆర్ ఘాట్ సందర్శించి సాయంత్రం నాలుగు గంటలకు నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జమాతె ఉలేమా హింద్ సంస్థను సందర్శించి తిరిగి సాయంత్రం 5:30కు అమీన్ ఫంక్షన్ హాలుకు చేరుకుని ఇఫ్తార్ విందులో పాల్గొంటారని తెలిపారు.

పది మూల్యాంకనం ప్రారంభం



మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలిస్తున్న మార్తాల వెంకట కృష్ణారెడ్డి, అనురాధ

కడప ఎడ్యుకేషన్ : పది పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం సోమవారం కడపలోని మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో క్యాంపు ఆఫీసర్ మర్రెడ్డి అనురాధ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి అన్ని సబ్జెక్టులకు సంబంధించి 1,96,635 పేపర్లు వచ్చాయి. మూల్యాంకన కేంద్రాన్ని పది పరీక్షల జిల్లా అబ్జర్వర్ మార్తాల వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో పేపర్లను దిద్దే సిబ్బందికి ఆలసత్వం తగదన్నారు. జవాబు పత్రాలను క్షుణంగా పరిశీలించి మార్కులు వేయాలన్నారు డీఈఓ, క్యాంపు ఆఫీసర్ మర్రెడ్డి అనురాధ మాట్లాడుతూ ఈ మూల్యాంకన ప్రక్రియ ఈ నెల 8వ తేదీ వరకు జరుగుతుందన్నారు.పేపర్లు దిద్దే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పేపర్లను జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని సూచించారు. మొదటి రోజు 1,96,635 పేపర్లకు 11,963 పేపర్లను మూల్యాంకనం చేశారని ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంపు ఆఫీసర్ రాజగోపాల్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం



రాజేశ్వరి

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. పులివెందుల పట్టణానికి చెందిన రాజేశ్వరి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. పదవీ బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషారాణిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు సిద్ధం



గోటితో వలిచిన తలంబ్రాలు తీసుకొచ్చిన సేవాసమితి సభ్యులు

ఒంటిమిట్ట : జై శ్రీరామ్ భక్తవత్సల సేవా సమితి తరఫున విజయవాడ నుంచి స్వామివారికి గోటితో వలిచిన 40 కేజీల తలంబ్రాలను రాములోరి కల్యాణానికి సిద్ధం చేసి సమర్పించారు. సోమవారం వారు మాట్లాడుతూ తాము గోటి తలంబ్రాలతోపాటు స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమ, పూలమాలలు, ముత్యాలు 200 గ్రాములు, ఎండుకొబ్బరి, ఖర్జూరాలు, పసుపుకొమ్ములు తీసుకొచ్చామని తెలిపారు.

నవోదయ ఫలితాలు విడుదల

రాజంపేట : ఉభయజిల్లాలకు సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయ ఆరోతరగతి ప్రవేశపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈమేరకు సోమవారం ప్రిన్సిపాల్ గీత ఒక ప్రకటనలో తెలిపారు. 20.1.2024న ప్రవేశపరీక్ష నిర్వహించారన్నారు. తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను హెచ్‌టీటీపీఎస్‌://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌వీవోడీఏవైఎ. జీవోవీ.ఇన్/ఎన్‌వీఎస్/ఎన్‌వీఎస్-ఎస్‌సీహెచ్‌వోవోఎల్/కెవడీఏపీఏ/ఈఎన్/హెచ్‌వోఎంఈ/ అనే వెబ్‌సైట్‌లో చూడొచ్చని తెలిపారు.

సంక్షేమ సారథి.. ప్రగతి వారధి

- అన్నమయ్య జిల్లాలో టీబీటీ, నాన్ డీబీటీ కింద రూ. 9450 కోట్లకు పైగా లబ్ధి
- పునర్విభజనతో ప్రగతి పరుగులు
- రాయచోటిలో అన్ని రకాలుగా పురోభివృద్ధి
- మదనపల్లెలో తలమానికంగా రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్న సీఎం
- నేడు మదనపల్లె టిప్పు సుల్తాన్ మైదానంలో మేమంతా సిద్ధం బహిరంగ సభ



రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయం

సాక్షి రాయచోటి : రాజు బాగుంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందనేది నానుడి. అందుకు తగ్గట్టుగానే అవినీతి లేని పారదర్శక పాలనే లక్ష్యంగా అడుగులు పడడంతో అభివృద్ధి తొణికిసలాడుతోంది. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితోపాటు ఇంకోవైపు పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేస్తూ మేమంతా సిద్ధం అనేలా నాయకుడు ముందుండి నడిపిస్తున్నారు. అందరి అభిమాన నేత కోసం అన్నమయ్య జిల్లా ఎదురుచూస్తోంది. ఆ సమయం రానే వచ్చింది. అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి ఉదయం 9 గంటలకు ములకలచెరువులోకి ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ప్రవేశించనుంది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కూడా ఆయన పర్యటన కోసం సిద్ధమని విన్నవిస్తున్నారు.

'అన్నమయ్య'లో అపార అభివృద్ధి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నమయ్య జిల్లాను పురోగతిబాట పట్టించింది. ప్రధానంగా జిల్లాలో పునర్విభజనలో భాగంగా రాజంపేట పార్లమెంట్‌ను జిల్లాగా మార్చి జిల్లా కేంద్రంగా రాయచోటిని ఎంపిక చేశారు. అంతకుముందు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడమే కాకుండా ప్రత్యేకంగా వారిని కంటికిరెప్పలా కాపాడుకుంది. జిల్లా కేంద్రమైన రాయచోటిలో రూ. 25 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రాయచోటి ప్రజల దాహార్తి తీర్చేందుకు రెండో పైపులైన్ కోసం రూ.100 కోట్లు వెచ్చిస్తోంది. పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రాయచోటిలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి సుమారు రూ. 100 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా సుమారు రూ. 8 కోట్లతో శిల్పారామం, కేంద్రీయ విద్యాలయం, పీజీ కళాశాల, మరో రూ. 3 కోట్లతో నగరవనం, ఆటలకు సంబంధించి క్రికెట్ స్టేడియం, మధ్యతరగతి ప్రజలకు సంబంధించి 50 ఎకరాల్లో ఎంఐజీ లే అవుట్, డబుల్‌రోడ్డు నిర్మాణాలు, మున్సిపాలిటీ పరిధిలో పార్కులు, నూతనంగా ఆర్టీసీ బస్టాండు, రైతు బజారు, సర్కిళ్లు, ఆర్అండ్‌బీ అతిథిగృహం, టౌన్ పోలీసుస్టేషన్, డీఎస్పీ కార్యాలయం, ఇంకా అనేక రకాల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. మదనపల్లెలో మూడు ఎకరాల్లో సుమారు రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల హైలెట్‌గా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కేంద్రీయ విద్యాలయం, మదనపల్లె వాసుల ఎన్నో ఏళ్ల కలగా ఉన్న బీటీ కళాశాలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడం, సుమారు రూ. 200 కోట్లతో గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చేశారు. అలాగే తంబళ్లపల్లె నియోజకవర్గంలోనూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. పీలేరులో కూడా రూ. 24 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, పీలేరు-తిరుపతి జాతీయ రహదారి నిర్మాణ పనులు వందలాది కోట్లతో, రైల్వేకోడూరు పరిధిలో రైల్వే అండర్ ఓవర్ బ్రిడ్జిలు, చిట్వేలి-రైల్వేకోడూరు ఫోర్‌లేన్‌రోడ్డు, రాజంపేట పరిధిలో రూ. 80 కోట్లతో పింఛా ప్రాజెక్టును దాదాపుగా పూర్తి చేశారు.

డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా లబ్ధి

అన్నమయ్య జిల్లాలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా సుమారు రూ. 9450 కోట్ల మేర లబ్ధి చేకూరింది. అనేక రకాల పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందించారు. ప్రతి నియోజకవర్గానికి సుమారు రూ. 1500 కోట్ల మేర ప్రయోజనం ఒనగూరింది.

జగనన్న రాక కోసం సిద్ధం

అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకకోసం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు. మేమంతా సిద్ధ కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులతోపాటు కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేసేందుకు మంగళవారం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా మదనపల్లెకు వస్తున్నారు. ఇప్పటికే కార్యకర్తలు, నాయకులు ఎన్నికల సమర శంఖారావం పూరించే కార్యక్రమంలో పాల్గొననున్నారు. అన్నమయ్య జిల్లాలోకి మంగళవారం ఉదయం 9 గంటల తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్ర ప్రవేశిస్తుంది. ఇప్పటికే పార్టీ శ్రేణులు, మహిళలు, పండుటాకులు సైతం ఆయనకు స్వాగతం పలికేందుకు ముందుకు కదులుతున్నారు.



మదనపల్లెలో సభకు ఏర్పాట్లు పూర్తి

మదనపల్లె పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానంలో మేమంతా సిద్ధం సభకు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సర్వం సన్నద్ధమైంది. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహింగ సభలో పాల్గొననున్నారు. ఇప్పటికే మైదానంలో పార్టీ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. సభ విజయవంతానికి పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

బస్సుయాత్రను విజయవంతం చేయండి

- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి


మదనపల్లె : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్రను అన్నమయ్య జిల్లాలో విజయవంతం చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానంలో మేమంతా సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎంపీ మిథున్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంగళవారం ఉదయం శ్రీసత్యసాయి జిల్లా బార్డర్ నుంచి బస్సుయాత్ర అన్నమయ్యజిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. ములకలచెరువు, పెద్దపాళ్యం, గోళ్లపల్లె, అంగళ్లు మీదుగా మధ్యాహ్నం 3 గంటలకు మదనపల్లె టిప్పు సుల్తాన్ మైదానానికి చేరుకుంటుందన్నారు. అక్కడ ఏర్పాటుచేసిన భారీ బహిరంగసభలో జననేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరిస్తారన్నారు. మేమంతా సిద్ధం మదనపల్లె బహిరంగసభకు జిల్లావ్యాప్తంగా 2లక్షలకు పైగా ప్రజలు హాజరవుతారనే అంచనాతో, పార్కింగ్, ఇతర వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ..సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడెప్పుడు చూద్దామని, ప్రజలంతా ఆతృతతో ఎదురుచూస్తున్నారన్నారు. చెప్పిన మాట ప్రకారం పథకాలన్నింటినీ అందజేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు పెద్దసంఖ్యలో సభకు తరలివచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మేమంతా సిద్ధంకు లభిస్తున్న ప్రజాస్పందనతో మళ్లీ రాష్ట్రంలో జగన్ ప్రభంజనం ఖాయమన్నారు.



బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

అవ్వాతాతలకు చంద్ర గ్రహణం

- పింఛన్ల పంపిణీకి దూరమైన వలంటీర్లు
- సచివాలయానికి వెళ్లి తెచ్చుకోవాల్సిందే
- టీడీపీ కుతంత్రాలపై వృద్ధులు, దివ్యాంగుల మండిపాటు



వలంటీర్‌లు వేకువ జామునే నిద్ర లేచి అర్హుల ఇంటింటికీ వెళతారు.పండుటాకులకు పింఛన్ నగదును అందజేస్తారు.సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్‌ల వ్యవస్థ మేధావుల మన్ననలు పొందింది.అలాంటి వ్యవస్థపై చంద్రబాబు బృందం కన్నేసింది. టీడీపీ కుయుక్తుల వల్ల వలంటీర్లు పింఛన్ పంపిణీకి దూరమయ్యారు. దీంతో వృద్ధులు ఇకపై సచివాలయాలకు వెళ్లి పింఛన్ తెచ్చుకోవాల్సిందే. టీడీపీపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కడప రూరల్ : సంక్షేమ పథకాల అమలులో సచివాలయాలు, క్షేత్ర స్థాయిలో పనిచేసే వాలంటీర్‌లు కీలకంగా మారారు. ప్రధానంగా వలంటీర్‌లకు తమ పరిధిలోని పేదల ఆర్థిక పరిస్థితులు బాగా తెలుసు. ఫలితంగా వారు ప్రభుత్వ పథకాలు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజల మన్ననలు పొందుతున్నారు.

సీఎం వైఎస్ చారిత్రాత్మక నిర్ణయం...

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన ప్రజల చెంతనే ఉండాలని భావించారు. దీంతో క్షేత్ర స్థాయిలోనే సచివాలయాలు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసేలా వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. వలంటీర్‌ల ద్వారా ప్రతి నెలా ఒకటోవ తేదీనే జిల్లా వ్యాప్తంగా 2.60 లక్షలకు పైగా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారు. అలాగే ప్రతి ఒక్క ప్రభుత్వ పథకం వలంటీర్‌ల ద్వారా లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రధానంగా కరోనా సమయంలో వారు చేపట్టిన సేవలు వెలకట్టలేనివి. దీంతో వాలంటీర్‌లు అంటే ప్రజలకు ఆత్మ బంధువులుగా మారారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో పింఛన్ల కోసం వెళ్లి పడిగాపులు కాయలేక ఇబ్బందులు పడ్డామని గుర్తు చేసుకుంటున్నారు. వలంటీర్‌ల రాకోసం వారంతా ఎదురు చూస్తున్నారు.

• బాబుకు మా ఉసురు తగులుతుంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా నెల నెల ఒకటో తేదీ తెల్లవారుజామున తలుపు తట్టి మరి పింఛన్ ఇచ్చేవారు. అలాంటిది వయో వృద్ధులు, వికలాంగుల పైన కక్ష సాధింపుతో చంద్రబాబు నాయుడు వలంటీర్ల సేవలపై కోర్టుకు వెళ్లడం దారుణం. ప్రాణం పోయినా చంద్రబాబు నాయుడుకు ఓటు వేసే ప్రసక్తే లేదు. మా బాగోగులు కోరుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మేము ఎప్పుడూ రుణపడి ఉంటాం. ఆయనకు ఓటు వేసి మళ్లీ మళ్లీ సీఎం చేసుకుంటాం.

- ఎం.శాంతయ్య, చెన్నూరు, వైఎస్‌ఆర్ జిల్లా

• వలంటీర్ల సేవలు ఎంతో విలువైనవి



వలంటీర్లు సమాజానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. రాష్ట్రంలోనే కరోనా సమయంలో ప్రొద్దుటూరుకు ప్రముఖంగా పేరు వచ్చింది. ఆ సమయంలో నిద్రాహారాలు మాని వలంటీర్లు పనిచేశారు. ప్రజలు ఇంటి నుంచి బయటికి రాకుండా వలంటీర్ల ద్వారా సేవలు పొందారు. టీడీపీ నాయకులు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వలంటీర్ల సేవలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరడం దారుణం.వలంటీర్ల మీద కక్షపూరిత ధోరణిని ఎందుకు అవలంభిస్తున్నారో అర్థం కావడం లేదు.

- జాఫర్, ప్రొద్దుటూరు.

• కరోనాలో అన్నీ సమకూర్చారు



కరోనా సమయంలో మేము బయటికి పోకున్నా వలంటీర్లు తెల్లవారకముందే ఇంటి వద్దకు వచ్చి పార్వతమ్మ అవ్వా అంటూ పిలిచి పెన్షన్ డబ్బులు చేతిలోపెట్టి పోయేవారు. ముసల్లోలం గతంలో మాదిరిగా పెన్షన్ కోసం దూరం వెళ్లకుండా రోజుల తరబడి తిరుగకుండా వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి డబ్బులు ఇచ్చిపోయేవాడు. వలంటీర్లు చాలా మంచోళ్లు. ఇప్పుడు సచివాలయం వద్దకు రమ్మంటున్నారు. ఎండలో గంటల తరబడి వేచి ఉండాలి.

- పార్వతమ్మ, నేతాజీనగర్ కాలనీ, జమ్మలమడుగు, వైఎస్‌ఆర్ జిల్లా

• 'కరోనా'లో అండగా నిలిచారు...



వాలంటీర్‌లు కరోనా ఆపద సమయంలో మాకు అండగా నిలిచారు. అవసరమైన సూచనలు..సమాచారం ఇచ్చారు. ప్రజల ఆరోగ్య ఆరోగ్యం కోసం పనిచేశారు. వారు ఇంటి వద్దకే వచ్చి మాకు సహాయపడ్డారు. ఇప్పుడెందుకు వారు దూరంగా ఉన్నారో అర్థం కాలేదు. వాలంటీర్‌లను అడ్డగించే వారికి ప్రజలే బుద్ధి చెపుతారు.

- వెన్నపూస సావిత్రి, ప్రకాష్‌నగర్, కడప.

• వలంటీర్లను అడ్డుకోవడం తగదు



ప్రతినెల 1వ తేదిన పింఛన్లు పంపిణీ చేసే వలంటీర్లను అడ్డుకోవడం తగదు. పింఛన్ సొమ్ముతో తాము బ్రతికేవారం. అలాంటి సొమ్ము పంపిణీలో ఆలస్యం కావడంతో ఇబ్బందులు ఎదురవుతాయి. ఆ విషయం మరిచి టీడీపీ అధినేత చంద్రబాబు పింఛన్ దారుల పట్ల ఇబ్బందికరంగా వ్యవహరించడం సరికాదు.

- వై.గంగిరెడ్డి, ఎస్‌టీబీఐ కాలనీ, కడప

• పథకాలు రాకుండా చేయడం తగదు



ఏ ఆఫీసుకు వెళ్లకుండానే మాకు రేషన్ కార్డు, ఇంటి స్థలం పట్టాను ఇంటి వద్దకే వలంటీర్లు తెచ్చి ఇచ్చారు. వారిని విధులకు దూరం పెట్టడమంటే.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడమే.

- బదుగు అంబిక, ఎస్సీ కాలనీ, దువ్వూరు


పశువుల్లోనూ అద్దె గర్భం

- ప్రయోగాత్మకంగా జిల్లాలో అమలుకు శ్రీకారం
- జాతి పశువులు అంతరించి పోకుండా కాపాడేందుకు సరోగసి

కడప అగ్రికల్చర్ : ఇప్పటి వరకు మనుషులు మాత్రమే అద్దెగర్భం(సరోగసీ) విధానంలో పిల్లలను కనడం విన్నాం. అయితే తాజాగా పశువుల్లోనూ ఈ విధానానికి శ్రీకారం చుట్టారు. జాతి పశువుల సంతతిని పెంచేందుకు ప్రభుత్వం, అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నాణ్యమైన పశువుల వీర్యాన్ని సేకరించి పిండాభివృద్ధి చేస్తున్నారు. దీనిని పశువుల గర్భంలోకి ఎక్కించి దూడలకు జన్మనిచ్చేలా చేస్తున్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో చింతలదీవి, గుంటూరు లా ఫామ్‌లో మేలు జాతి పశువుల వీర్యంలో పిండాలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ పిండాలను ఎంపిక చేసిన నాటు పశువుల గర్భంలో పెట్టడం ద్వారా స్వచ్ఛమైన జాతి దూడలు అభివృద్ధి చెందనున్నాయి. ఇందులో ఒక పిండం పూర్తి ధర రూ. 10 వేలు ఉండగా ప్రస్తుతం ప్రయోగాత్మకంగా రైతులకు ఉచితంగా వేస్తున్నారు. ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో కూడా ఈ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం రైల్వే కోడూరులో డాక్టర్ ప్రతాప్, రాయచోటిలో డాక్టర్ జగన్నాథరెడ్డి, పులివెందుల్లో డాక్టర్ హరికౌశల్‌కు శిక్షణ కూడా ఇచ్చారు.

పెరిగిన సాంకేతికత...

పశుసంవర్ధకశాఖలో సాంకేతికత పెరుగుతోంది. మొన్నటి వరకు కృత్రిమ గర్భధారణతో నాటు పశువుల్లో మేలు జాతి దూడలు అభివృద్ధి చేశారు.



పుంగనూరు జాతి దూడ, ఆవు

ఇటీవల లింగ నిర్ధారిత వీర్యంతో 95 శాతం పెయ్య దూడలే పుట్టేలా చర్యలు చేపట్టారు. తాజాగా మేలు జాతి పశువుల వీర్యంతో అభివృద్ధి చేసిన పిండాలను గర్భంలోకి ప్రవేశపెట్టే సాంకేతికత కూడా అందుబాటులోకి తెచ్చింది. నాటు పశువులకు పిండ మార్పిడి ద్వారా వందశాతం స్వచ్ఛమైన జాతి దూడలే పుడుతుండటం విశేషం.

పిండమార్పిడికి అవసరమైన నాటు ఆవులను గుర్తించి సిద్ధం చేసుకోవాలి. ఎదకు వచ్చి ఎద ఆరిపోయిన ఏడో రోజు నాటు ఆవుల గర్భంలోకి పిండాన్ని బదిలీ చేస్తారు. ఇన్‌ఫెమినేసన్ గన్ ద్వారా గర్భంలోకి పిండాన్ని ప్రవేశ పెడతారు. గర్భకాలంలో ఎటువంటి మార్పు ఉండదు. ఆవులు 9 నెలల 9 రోజులకు, బర్రెలు 10 నెలల 10 రోజులకు ఈతకు వస్తాయి, అద్దెగర్భంలో 100 శాతం జాతి పెయ్య దూడలే పుడతాయి. రెండు, మూడు దశాబ్దాలతో పోలిస్తే జాతి పశువుల సంతతి తగ్గిపోతోంది. ఒంగోలు, గిర్, సాహివాల్ వంటి జాతి పశువుల సంతతిని, పాల ఉత్పత్తిని పెంచేందుకు అద్దెగర్భం తోడ్పడుతోందని అధికార యంత్రాంగం స్పష్టం చేస్తోంది.

ఇప్పటి వరకు...

ఉమ్మడి వైఎస్సార్‌జిల్లాలో రైల్వే కోడూరు మండలంలో 30 పశువులను అద్దె గర్భం కోసం గుర్తించారు. వీటిలో ఇప్పటి వరకు 25 వాటికి అద్దె గర్భంలో పిండాలను వదిలారు. ఇందులో భాగంగా శెట్టిగుంటకు చెందిన హరి అనే రైతుకు చెందిన నాటు ఆవు గర్భంలో 2023 మార్చి 4న ఏడు రోజుల వయసున్న ఘనీకృత పుంగనూరు జాతి పిండాన్ని అద్దె గర్భంలో ఉచితంగా ప్రవేశ పెట్టారు. ఇందుకు సంబంధించి రైతులకు 2500 విలువ చేసే దాణా, ఖనిజ లవణాలను ఉచితంగా అందజేశారు. సంబంధిత పశువు 2023 డిసెంబర్ 17న మేలు జాతి పుంగనూరు జాతి కొడె దూడకు జన్మనిచ్చింది. మరో రైతులకు సంబంధించిన ఆవుకు మెర్ర జాతి దూడ జన్మించింది.

దేశంలోనే మొదటిసారిగా నాటు ఆవుకు పుంగనూరు జాతి దూడ పుట్టినట్లు పశువైద్యాధికారులు తెలిపారు. ఇందుకు గుర్తుగా పశుసంవర్ధకశాఖ ఈ దూడ ఫొటోతో టేబుల్ క్యాలెండర్‌ను ముద్రించినట్లు తెలిపారు.పులివెందుల్లో ఐదు, రాయచోటిలో ఐదు పశువులను గుర్తించారు. వీటిలో కూడా త్వరలో అద్దె గర్భంలో పిండాలను వదలనున్నారు.

చక్కటి అవకాశం...



మేలు జాతి పశువుల అభివృద్ధికి సరోగసి చక్కటి అవకాశం. ఇంతవరకు లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. తాజాగా అద్దెగర్భంతో జాతి దూడలకు జన్మనిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఉమ్మడి వైఎస్సార్‌జిల్లాలో రైల్వేకోడూరు, పులివెందుల, రాయచోటిలో ఈ కార్యక్రమం నడుస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- డాక్టర్ రమేష్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి వైఎస్సార్‌జిల్లా.

165 మేలు జాతి పెయ్య దూడల అభివృద్ధి

లింగనిర్ధారణ వీర్యానికి సంబంధించి ఇప్పటిదాకా జిల్లాకు 5500 డోసులు వచ్చాయి. ఇందులో 2 వేల డోసులతో ఆవులు, నాటు బర్రెలకు కృత్రిమ గర్భధారణ చేశారు. వాటికి సంబంధించి ఇప్పటి వరకు 175 దూడలు జన్మించగా ఇందులో 165 పెయ్య దూడలు జన్మించడం విశేషం. రానున్న రోజుల్లో లింగనిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసే కార్యక్రమాన్ని చేపడుతూనే మరో వైపు అద్దె గర్భంతో జాతి పశువులను అభివృద్ధి చేసే ప్రక్రియను కూడా చేపట్టనున్నారు.

క్లుప్తంగా

కడప పోలీస్ సబ్ డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు



ఎం.డి.షరీఫ్, కడప డీఎస్పీ

కడప అర్బన్ : కడప పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఏప్రిల్ 1 (సోమవారం) నుంచి 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని కడప డీఎస్పీ ఎం.డి.షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నా 24 గంటల ముందు లిఖిత పూర్వకంగా పోలీసు వారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అలా కాని పక్షంలో చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

స్కేటింగ్ పోటీల్లో కడప క్రీడాకారులకు పతకాలు



స్కేటింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న డీఎస్‌డీఓ కె. జగన్నాథరెడ్డి

కడప స్పోర్ట్స్ : కడప నగరానికి చెందిన క్రీడాకారులు 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల స్కేటింగ్ టోర్నమెంట్‌లో పతకాలు సాధించారు. మార్చి 27 నుంచి 29వ తేదీ వరకు తిరుపతి నగరంలో నిర్వహించిన స్కేటింగ్ టోర్నమెంట్‌లో అండర్–11 విభాగంలో ఆర్.కె. జెస్సికా ఏంజి ఒక రజతం, రెండు కాంస్య పతకాలు సాధించగా, ఎస్.వి. పార్థివన్‌రెడ్డి ఒక రజత పతకం, 1 కాంస్య పతకం సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటడంతో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో నిర్వహించే జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కడప డీఎస్‌డీఓ కె. జగన్నాథరెడ్డి క్రీడాకారులను అభినందించారు. శిక్షణ ఇచ్చిన స్కేటింగ్ కోచ్ విలియం కేరీని అభినందించారు.

భానుడి భగభగ




వేసవి ప్రారంభంలోనే సూర్యుడు నిప్పులు గక్కుతున్నాడు. ఉదయం 9 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. మధ్యాహ్నం రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఓవైపు ఎండలు, మరోవైపు ఉక్కపోతతో ప్రజలు సతమతమవుతున్నారు.

- రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత
- ఇంటి నుంచి బయటకు రావాలంటే జంకుతున్న జనం
- 42.4 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు
- వేడి గాలులతో జనం ఉక్కిరిబిక్కిరి

కడప అగ్రికల్చర్ : వేసవికాలం ఆరంభమైంది. రోజు రోజుకు భానుడు భగభగ మంటున్నాడు. ఫలితంగా ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతూ ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 9 గంటలకే జనాలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. ఒకవైపు వేడిగాలులు మరో వైపు ఎండల తీవ్రతతో జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతూ 40 డిగ్రీలు దాటాయి. దీంతో జనాలు బెంబేలెత్తి పోతున్నారు. ఏప్రిల్ మొదట్లోనే ఈ మేర ఉష్ణోగ్రతలు ఉంటే మే నెలలో పరిస్థితి ఎలా ఉండబోతుందోనని జనాలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఇదే సమయంలో అత్యల్పం 26.1 ఉండగా అత్యధికం 38.1 డిగ్రీలు ఉన్నాయి. అలాంటిది ఈ ఏడాది ఇదే సమయానికి అత్యల్పం 24.2 ఉండగా అత్యధికం 41.0 డిగ్రీలు ఉంది. గత ఏడాది కంటే ఈ ఏడాది అధికంగా రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి తోడు ఈ ఏడాది వర్షాలు కూడా సరిగా లేకపోవడంతో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఫలితంగా కడప నగరంతోపాటు జిల్లాలోని పలు మండలాల్లో మంచినీటి ఎద్దడి నెలకొంది. కడప నగరంలో నాలుగైదు రోజులకు ఒకసారి మంచి నీరు వస్తోంది. దీంతో జనం మంచినీటికి అవస్థలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాత్రిళ్ల నిద్రలు మాని మంచినీటి కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. దీనికితోడు వాహనాల సంఖ్య పెరిగి వాయు కాలుష్యం ఎక్కువగా ఉండటం ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణాలుగా వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీంతోపాటు వాతావరణశాఖ కూడా వడగాల్పుల వార్నింగ్ బెల్ ఇచ్చింది. వచ్చే నాలుగు రోజులూ 3 నుంచి 5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని సూచించింది. కనుక జనం అప్రమత్తంగా ఉంటూ ఎండల తీవ్రత నుంచి తప్పించుకునే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గత వారం నుంచి క్రమేపీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో గత వారం రోజుల నుంచి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతూ వస్తున్నాయి. గత నెల 26వ తేదీ మంగళవారం 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా 27వ తేదీ 40.2 డిగ్రీలు, 28వ తేదీ 41.2 డిగ్రీలు, 29వ తేదీ 41.8 డిగ్రీలు, 30వ తేదీ 42.4 డిగ్రీలు, 31వ తేదీ 40.4 డిగ్రీలు, ఏప్రిల్ 1వ తేదీన 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతోపాటు గాలిలో కూడా తేమశాతం 60కి పడిపోయింది. ఫలితంగా ఉక్కపోత పెరుగుతోంది.



ఈ సారి చలి తీవ్రత తక్కువే..

ఈ ఏడాది చలి తీవ్రత కూడా అంతంత మాత్రంగానే ఉండింది. డిసెంబర్ చివర్లో కొద్ది రోజులు చలి ప్రభావం ఉన్నా తర్వాత దాని ప్రభావం తగ్గింది. సంక్రాంతి సమయంలో కూడా చలి తీవ్రత అంతగా కనిపించలేదనే చెప్పాలి. ఫిబ్రవరి నెల నుంచి ఎండలు పెరుగుతూ వచ్చి మార్చి నెల వచ్చేలోపు ఎండలు ముదిరి ఉక్కపోత భారీగా పెరిగింది.

పెరిగిన విద్యుత్తు వినియోగం..

జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో విద్యుత్తు వినియోగం కూడా భారీగా పెరిగింది. ఎండల తీవ్రతకు తట్టుకోలేక 24 గంటల పాటు ఫ్యాన్లు తిరగాల్సి వస్తోంది. వీటితోపాటు కూలర్లు, ఏసీల వాడకం కూడా పెరిగింది. బయట తిరిగే జనాలు ఎండ నుంచి తప్పించుకునేందుకు టోపీలను, చిన్నపాటి గొడుగులను కొనుగోలు చేస్తున్నారు. ఎత్తయిన భవనాల్లో ఉండేవారు కూల్ పెయింట్లను వేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు.

రోజుకు ఆరు లీటర్ల నీరు తాగాలి..



వేగంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో చర్మంలోని నీటి శాతం పూర్తిగా ఆవిరైపోతుంది. ఎండ విపరీతంగా పెరగడంతో చెమట ద్వారా సోడియం లవణాలు ఎక్కువగా వెళ్లిపోతాయి. కొంత పొటాషియం లవణాలు కూడా వెళ్లిపోవడంతో హీట్ హైపర్ పైరెక్సియా అనే వడదెబ్బ సోకే ప్రమాదం ఉంది. దీంతో జ్వరం, మగతగా ఉండటం, వాంతులు రావడం జరుగుతుంది. లవణాల శాతం పూర్తిగా తగ్గితే కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా లేకపోలేదు. బయటకు వెళ్లేవారు ఉప్పు బాగా వేసుకుని మజ్జిగ తీసుకోవాలి. అందరికి అందుబాటులో ఉండే అరటిపండు తప్పకుండా తీసుకోవాలని ఇందులో పొటాషియం స్థాయి ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నారు. బయటకు వెళ్లేటప్పుడు ఉప్పు, చక్కెర కలిపిన మజ్జిగ నీరు మనతోపాటు తీసుకెళ్లాలి. మామూలు నీటితోపాటు అప్పుడప్పుడు ఈ నీరు కూడా తాగుతూ ఉండాలి. బయట తిరిగే ప్రతి ఒక్కరూ రోజుకు నాలుగు నుంచి ఆరు లీటర్ల నీరు తాగుతూ ఉండాలి.

– డాక్టర్ కోటకొండ మనోహర్, జనరల్ ఫిజిషియన్, రిమ్స్

జాగ్రత్తలు పాటించాలి..



జిల్లాలో ఎండల తీవ్రత క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండ తీవ్రత పెరగక మునుపే ఉదయం 11 గంటలలోపు పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలి. ఎండలకు ఎక్కువగా తిరిగేవాళ్లు తలపై టోపీలను ధరించాలి. దీనికి తోడు మంచినీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. అలాగే పండ్ల రసాలు, జావ, నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే పలుచని వస్త్రాలను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకుని ఎండల నుంచి తప్పించుకోవాలి. వడదెబ్బకు గురైన వ్యక్తిని ముందుగా చల్లని ప్రదేశంలో ఉంచాలి. చల్లని తడి గుడ్డతో ఒళ్లంతా తుడవాలి. ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చల్లని గాలి తగిలేలా చర్యలు తీసుకోవాలి. తరువాత ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాపించాలి. తరువాత వైద్యుడిని సంప్రదించాలి.

– నాగరాజు, డీఎంఅండ్ హెచ్ఓ

నవశకం



వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న సర్కారు బడుల రూపురేఖలు మార్చేశారు.. పేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్నారు. సచివాలయాల ద్వారా క్షణాల్లో ప్రతి పని జరుగుతోంది. ఫలితంగా పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో నాకు ఇల్లు మంజూరు చేశారు. గతంలో ఇల్లు లేక ఇబ్బంది పడుతుండే దాన్ని. ఇంతకు ముందు ఎన్నోసార్లు ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాను. అయినా ప్రయోజనం లేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నా సొంతింటి కల నెరవేరింది. జగన్ మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– కె.ఈశ్వరమ్మ, నాగిరెడ్డిగారిపల్లె పంచాయతీ, గోరావాండ్లపల్లె, సంబేపల్లె మండలం, అన్నమయ్య జిల్లా

రూపాయి ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు



రూపాయి ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు వచ్చాయి. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సచివాలయంలోనే ఇస్తున్నట్లు మా వలంటీర్ ధనుంజయ చెప్పడంతో దరఖాస్తు చేసుకున్నాను. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే ధ్రువీకరణ పత్రాలు వచ్చినట్లు వలంటీర్ ద్వారా తెలిసింది. సచివాలయం వద్దకు వెళ్లి తెచ్చుకున్నాను. గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగినా కాని వచ్చేవి కాదు. జగనన్న ప్రభుత్వం వచ్చాక వలంటీర్ ద్వారా అన్ని పథకాలు ఇంటి వద్దకే వస్తుండటం సంతోషంగా ఉంది.

– కె.ఊర్మిళాదేవి, సీఎం కొత్తపల్లె, సంబేపల్లె మండలం.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

బి.కోడూరు : మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డి రమణారెడ్డి (40) అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఐత్రంపేట పంచాయతీలోని రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన నాగిరెడ్డి రమణారెడ్డి ఆదివారం రాత్రి వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బి.కోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రూ. 15 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం

పీలేరు : వాహనంతోపాటు రూ. 15 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం చేసుకుని ఓ నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎఫ్ఓ జె.వి. సుబ్బారెడ్డి తెలిపారు. ఫారెస్ట్ అధికారులకు అందిన రహస్య సమాచారం మేరకు ఆదివారం రాత్రి నుంచి సోమల మండలం కందూరు వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సోమవారం తెల్లవారుజామున కలికిరి వైపు నుంచి వచ్చిన కారును అటవీ సిబ్బంది ఆపే ప్రయత్నం చేశారు. అయితే వాహనాన్ని ఆపకుండా వేగంగా చౌడేపల్లె వైపు వెళ్లడంతో సిబ్బంది అప్రమత్తమై వెంబడించారు. రాయలపేట వద్ద కారును అడ్డగించగా అందులో ముగ్గురు పరారు కాగా ఒక నిందితుడు పట్టుబడ్డాడు. కారును పరిశీలించగా 345 కేజీల బరువు గల పది ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తమిళనాడు రాష్ట్రం జమునముత్తూరుకు చెందిన తాతన్‌గా గుర్తించారు.

సంక్షేమం.. అభివృద్ధే ప్రచార అస్త్రాలు

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

బ్రహ్మంగారిమఠం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మన ప్రచార అస్త్రాలు సంక్షేమం, అభివృద్ధేనని వైఎస్సార్‌సీపీ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో మొదటి సారి బ్రహ్మంగారిమఠంలో సోమవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డితో కలసి నిర్వహించారు. అనంతరం మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ మన ప్రభుత్వం ఐదేళ్ల ప్రజలకు చేసిన మేలు గురించి ప్రతి కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఇందుకు బి.మఠం నాయకులు సిద్ధమేనా అని ఎంపీ అనగానే కార్యకర్తలు ఒక్కసారిగా మేము సిద్ధం అని బదులిచ్చారు. వచ్చే ఎన్నికలు మనకు చాలా విలువైనవి అన్నారు. బి.మఠం మండలంలో గత మెజార్టీకన్నా అధికంగా రావాలి అన్నారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాలేమనే బీజేపీతో పొత్తుపెట్టుకొని నాటకాలు ఆడుతున్నాడన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరన్నారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలన్నారు ఇందుకు తాము కూడా కార్యకర్తల వెంట ఉంటామన్నారు. అనంతరం జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు చేసిన సంక్షేమం దేశంలో ఏ ముఖ్యమంత్రి చేసి ఉండరన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, ఎంఆర్‌జీఎస్ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాసులరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

టీడీపీ నుంచి 500 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



టీడీపీ నుంచి వైఎస్సార్‌పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాచమల్లు

బ్రహ్మంగారిమఠం : మండలంలోని నేలటూరు, మల్లేపల్లె, ముడుమాల, చౌదరివారిపల్లె, పలుగురాళ్లపల్లె గ్రామ పంచాయతీలలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 500 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి సోమవారం బి.మఠంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో వీరు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బి.మఠం మండలం నుంచి జెడ్పీటీసీ, ఎంపీపీల ఆధ్వర్యంలో ఇంత గొప్పగా పార్టీలో చేరికలు ఉన్నాయంటే వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఏ విధంగా ఉంటుందో అర్థమవుతోందన్నారు. పార్టీలోకి చేరిన ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు.

అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. అట్లూరు క్రాస్‌రోడ్డులోని చెండువాయి, మద్దూరు, ఉప్పుటూరు, వరికుంట కాలనీలలో సుమారు 200 కుటుంబాలు టీడీపీ నుంచి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ల చిన్న సూరారెడ్డి, ఇరగంరెడ్డి భాస్కర్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, సిద్ధవటం పెంచల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ రొండా మాధవరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారి గంగిరెడ్డి, మండల నాయకులు రాజారెడ్డి, రమణయ్య, బాలకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, గోపాల్, గంగిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి

రాజుపాళెం : ఏ గ్రామంలోనైనా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి అన్నారు. రాజుపాళెం మండలంలోని కుమ్మరపల్లె టీడీపీ సర్పంచ్ కవలకుంట్ల జయలక్షుమ్మ, భర్త కవలకుంట్ల సుదర్శన్‌రెడ్డితో పాటు నలభైఏళ్ల నుంచి టీడీపీలో ఉన్న కుమ్మరపల్లె నారపురెడ్డి, సీతారామిరెడ్డిలను సోమవారం వైఎస్సార్‌సీపీలోకి ఎమ్మెల్యే రాచమల్లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ రాజుపాళెం మండలంలో వైఎస్సార్‌సీపీ బలం వెయ్యి ఏనుగుల బలంగా మారిందన్నారు. ఇదివరకే మాజీ ఎంపీపీ చిన్నశెట్టిపల్లె ప్రభాకర రెడ్డి పార్టీలోకి రావడం, గత నాలుగు రోజులుగా పర్లపాడు, వెల్లాలలో కూడా వైఎస్సార్‌సీపీ బలం పెరిగిందన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, రామమోహన్ రెడ్డి, యువ నాయకుడు జయంత్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రవి, సత్యబాబు, సుదర్శన్, విజయ్, సుగుణ పాల్, వెల్లాల దేవస్థానాల చైర్మన్ జగదీశ్వర రెడ్డి, వెంకటపతి రెడ్డి, ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా కుమ్మరపల్లెలో ప్రమాదానికి గురైన రమణ కుమారుడు సురేంద్రను పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం కుమ్మరపల్లెలో నల్లదిమ్ము మురళీధర్ ఇంటికి వెళ్లారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 70 కుటుంబాలు

వెల్లాలలో సోమవారం సాయంత్రం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 70 కుటుంబాలు చేరాయి. వారిలో నల్లదిమ్ము నారపురెడ్డి, సీతారామిరెడ్డి, సర్పంచ్ జయలక్షుమ్మ, కవలకుంట్ల సుదర్శన్‌రెడ్డి, జీరెడ్డి శివశంకర్ రెడ్డి, సూరారెడ్డి, శేఖర్ రెడ్డి, కుమ్మర రమణ, వడ్డె రవి, శేషా రెడ్డి, రామనాధుల శ్రీను వారి బంధువులు చేరినట్లు తెలిపారు.

ప్రాణం తీసిన పచ్చిమిరపకాయ గొడవ

భర్త మాటలకు మనస్థాపం చెంది ఆత్మహత్య

మదనపల్లె : భార్యాభర్తల మధ్య పచ్చిమిరపకాయల విషయమై జరిగిన వాగ్వాదం చివరకు భార్య ఆత్మహత్యకు దారితీసింది. మదనపల్లె మండలంలో జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా.. వాల్మీకిపురం మండలం జెర్రావారిపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, కవిత(37) దంపతులు స్థానిక తట్టివారిపల్లె క్రాస్‌లో నివాసం ఉంటున్నారు. చంద్రశేఖర్‌రెడ్డి చిరు వ్యాపారం చేసేవాడు. సోమవారం మధ్యాహ్నం భర్త ఇంటికి పచ్చిమిరపకాయలు తీసుకెళ్లాడు. ఇప్పటికే ఇంట్లో పచ్చిమిరపకాయలు ఉన్నాయి కదా మళ్లీ ఎందుకు తెచ్చావు అంటూ భర్తపై కవిత కోప్పడింది. దీంతో భర్త కూడా ఆమెను గట్టిగా దబాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈ నేపథ్యంలో ఆమె ఇంట్లో నుంచి వెళ్లిపోయి నేరుగా సీటీఎం గ్రామం ఆంజనేయస్వామి గుడి పక్కనున్న రైల్వేట్రాక్‌పై తిరుపతి– గుంతకల్లు ప్యాసింజర్ రైలుకు ఎదురుగా వెళ్లడంతో క్షణాల్లో ప్రాణాలు కోల్పోయింది. గమనించిన లోకోపైలట్ సీటీఎం రైల్వే స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. కదిరి రైల్వే ఎస్ఐ రహీం, హెడ్‌కానిస్టేబుల్ బాబునాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వకమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు.



రైలు కిందపడి మృతి చెందిన మహిళ

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

SINGLE SITTING

■ SINGLE SITTING : 10th, 12th, B.A, B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs / Back Logs) from recognised Universities. Exams in April/May. Cont. ✆ : 73383 76874

SERIVCES

BUSINESS OFFER

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌లు అందిస్తుంది. వ్యక్తిగత, విద్య, టీకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్ కావలెను. DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు. ✆ 9773917835.

శివశక్తి జ్యోతిష్యాలయం

■ ఉచిత జ్యోతిష్యం. ఉద్యోగం, వ్యాపారం, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, వశీకరణం. ఇంకా ఎటువంటి సమస్యలున్నా 3 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబడును. సెల్ : 76767 03640.

CHANGE OF NAME

■ BURRU SIVARAMI REDDY అను నా పేరును MOPURAM SUDHAKAR REDDY గా మార్చుకోబడినది. నా చిరునామా: MOPURAM SUDHAKAR REDDY S/o MOPURAM VENKATARAMANA REDDY, R/o KUMMARAPALLI, ROUTHUKUNTA, SAMBEPALLI(MANDAL), ANNAMAYYA (DISTRICT), A.P.

WANTED

■ C.K Plywood షోరూం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ బాయ్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, లోకల్ వారికి ప్రాధాన్యత, ప్రొద్దుటూరు సెల్: 9440490804

■ కడపలోని HOB ఫైనాన్షియల్ సర్వీస్ కంజ్యూమర్ లోన్స్ నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఏదైనా డిగ్రీ సెల్ : 9642945460

■ మహిళ వర్కర్ కావలెను. కడప నగరంలో లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు మహిళ వర్కర్ మరియు లేడి వంట మనిషి, వంట సహాయకురాలు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సంప్ర: 8919810825

■ ప్రముఖ ఆటో మొబైల్ రంగంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు ఆసక్తి గలవారు అభ్యర్థులు బద్వేల్, రాయచోటి, పులివెందుల, రాజంపేట, రైల్వేకోడూరు, ప్రొద్దుటూరు ఏరియాలలో కావలెను. కడపలో Accessories మేనేజర్-1, ఫైనాన్స్ మేనేజర్ -1, రిసెప్షనిస్ట్-1 వర్క్‌షాప్ నందు పనిచేయుటకు మాస్టర్ టెక్నీషియన్-2, మాస్టర్ ఎలక్ట్రీషియన్-2 కావలెను. సంప్ర: 8886887277, 8886887275, 9701085684

■ కడప టౌన్ NGO కాలనీలోని లిటిల్ మాస్టర్స్ ప్లే స్కూలు (A.C) నందు పనిచేయుటకు E.M లో అనుభవజ్ఞులైన లేడీ ప్రీ ప్రైమరీ టీచర్లు మరియు PROలు M/F కావలెను. సంప్ర: 8919953765, 9030211909

■ మెగా జాబ్‌మేళా లో భాగంగా బెస్ట్ వేంకటేశ్వర, హైదరాబాద్ ... MBA, MCA, నర్సింగ్, లేదీ PAలు కావలెను. సంప్ర 9440837947, 9440538878

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకువర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073

■ పెద్దపల్లి కాలు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీరూమ్ +భోజనం. Hyd. Ph: 9014885406

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ... ఈ విషయాన్ని గమనించగలరు.

